మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 13 డిసెంబరు 2024 పేజీలు 8


## పెంచిన డైట్ చార్జీల ఈ నెల

# 14 నుండి మెను అమలు

### - కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి - కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో ఈనెల 14వ తేదీన ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల కనుగుణంగా మెనూ అమలు కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈనెల14 న డైట్ చార్జీల పెంపు మెనూ అమలు ప్రారంభ కార్యక్రమం నిర్వహణ, గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై ఎస్.సి., ఎస్.టి.,బి.సి.,మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్ లు, వసతి గృహాల సంక్షేమ అధికారులు,సంక్షేమ శాఖల శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు భారీగా పెంచినట్లు,పెంచిన చార్జీల కనుగుణంగా డైట్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని, ఈ నెల 14 న జిల్లాలోని ఎస్.సి.,ఎస్.టి.,బి.సి.మైనార్టీ గురుకుల పాఠశాల లు,సంక్షేమ వసతి గృహాల్లో మెనూ అమలు పై ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈనెల 14వ తేదీన నిర్వహించే కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు,జిల్లా అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.ప్రతి హాస్టల్,గురుకుల పాఠశాల కు ముఖ్య అతిథులుగా అధికారులను నియమించినట్లు తెలిపారు. సంబంధిత గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లి దండ్రులు,ముఖ్యంగా తల్లి ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు. 8 సంవత్సరాల తర్వాత 40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200% పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.జిల్లాలో జడ్చర్ల, దేవరకద్ర నియోజక వర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శంఖు స్థాపన చేయడం జరిగిందని అన్నారు. గురుకుల పాఠశాలలు, హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. గురుకుల పాఠశాల లు,హాస్టల్ లలో పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.వంట గదుల్లో పరిశుభ్రత,ఆహార నాణ్యతలో తగిన జాగ్రత్త తీసుకోవాలని అన్నారు.అన్ని పాఠశాలలు,హాస్టల్లో ఫుడ్ సెఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆహార నాణ్యత విషయం లో ఎటువంటి అలసత్వం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి గురుకుల పాఠశాల,హాస్టల్ లో ప్రభుత్వ శాఖల నుండి సూపర్ వైజరీ అధికారులను నియ మించినట్లు తెలిపారు. పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల వివరాలను తెలిపేలా బ్యానర్లను ప్రతి గురుకుల హాస్టల్ లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప. పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్

### - లబ్దిదారుని ఫోటోను యాప్లో అప్లోడ్ చేసిన కలెక్టర్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం,పెద్ద కార్పాముల గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తూ, ప్రజా పాలనల్లో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు సమర్పించిన మాధవి ఇంటిదగ్గర స్వతహాగా లబ్ధిదారుల సమాచారాన్ని జిల్లా కలెక్టర్ ఫోటోను దింపి యాప్లో అప్లోడ్ చేశారు. అనంతరం అలివేల ఇంటిదగ్గర ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన సమాచారాన్ని పంచాయతీ కార్యదర్శి అప్లోడ్ చేశారు. పెద్దకొత్తపల్లి మండలం,పెద్ద కార్పాముల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను

# స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్నాసాగర్‌లో అనుమతి లేకుండా

# అక్రమ నిర్మాణాలు

### - పంచాయతీ నోటీసులు ఇస్తే కూడా పట్టించుకోరు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో గ్రామ పంచాయతీ పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణాలు పార్టీని అడ్డుపెట్టుకొని కొందరు ఇలాంటి పనులు చేస్తూన్నారేనే ఆరోపణలు గ్రామస్తుల నుండి వినిపిస్తున్నాయి గ్రామపంచాయతీ కార్యదర్శి కూడా పలు మార్లు ఈ విషయమై సదరు వ్యక్తి నోటీస్ కూడా ఇచ్చిన పట్టించువడం లేదని వాపోయారు ఈ విషయంపై అధికారులతో వివరణ కోరగా గ్రామ కంఠం భూమిలో అనాధికారంగా నిర్మాణాలు గుర్తించమని అందుకు సంబంధించిన నోటీసులు కూడా జారీ చేసిన లెక్కచేయకుండా అక్రమ నిర్మాణ పనులను యదావిధిగా కొన సాగిస్తున్నారు. ఇట్టి అక్రమ నిర్మాణాలు గ్రామంలో చాలానే జరుగుతున్నాయని ఇట్టి విషయంపై గ్రామ ప్రజలు అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన దౌర్జన్యాలకు దిగుతున్నారని గ్రామ ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు గ్రామంలో జరిగే అక్రమ నిర్మాణాల పైన సమగ్రమైన విచారణ జరిపించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోతే గ్రామ పంచాయతీలోని భూములు భవిష్యత్ లో కనుమరుగు అవుతాయని నేడు ఒకరితో మొదలుకొని ఎక్కడపడితే అక్కడ కబ్జాలు అక్రమ నిర్మాణాలు కొనసాగే అవకాశం ఉందని కాబట్టి ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి గ్రామ కంట భూములను అన్యక్రాంతం కాకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈవిషయమై ఎంపీఓ కు మేజర్ న్యూస్ వివరణ కోరగా గ్రామ పంచాయతీ స్థలం వివాదంలో నోటీస్ ఇచ్చి పోలిస్ ప్రోటక్షన్ తో అట్టిపనులను నిలిపేయడం జరుగుతుందన్నారు.

# భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురబీ



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో కే.ఎల్. ఐ, బీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పై సమీక్ష నిర్వహించారు. కే ఎల్ ఐ ప్రాజెక్ట్ కు సంబంధించి గణపురం మండల పరిధిలోని గణపురం బ్రాంచ్ కెనాల్ కోసం 94 ఎకరాల భూమిని వెంటనే సర్వే చేయించి భూసేకరణ చేపట్టాలన్నారు. అదేవిధంగా ఘనప సముద్రం రిజర్వాయర్ కు సంబంధించి 197ఎకరాలస్ భూమి సర్వే చేయించి భూసేకరణ వేగవంతం చేయాలని ఆదేశించారు. కర్నె తాండ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో భూసేకరణకు సంబంధించి అటవీశాఖ అధికారులతో చర్చలు జరపాలన్నారు. ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో తమ సిబ్బందితో సమీక్షిస్తూ, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటు భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. బీమా ప్రాజెక్టులో భాగంగా ఖానాయిపల్లి ఆర్ అండ్ ఆర్ గ్రామాన్ని కంపెన్సేషన్ ఇచ్చి త్వరగా షిఫ్ట్ చేసేందుకు ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా శంకర్ సముద్రం పూర్తిగా నింపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నీటిపారుదల ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఈ నరేందర్ రెడ్డి, ఏడి సర్వే బాలకృష్ణ, తాసిల్దార్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
13 డిసెంబరు 2024

## ఈనెల 16 వరకు ఓపెన్ స్కూల్ ప్రవేశాలు

**కోస్గి మేజర్ న్యూస్:** ఓపెన్ పది,ఇంటర్మీడియట్ ప్రవేశాలు ఈనెల 16 వరకు కొనసాగుతాయని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన వారు పదవ తరగతి,పది పాసైన విద్యార్థులు ఇంటర్మీడియట్ కు అర్హులని వారు మాత్రమే ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాల కొరకు 9618317850 నెంబర్ ను సంప్రదించగలరని కోరారు.

## మమ్మల్ని రెగ్యులర్ చేయాలంటూ సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** గత పదాళ్లుగు సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖ లో విలీనం చేసి మమ్మల్ని రెగ్యులర్ చేయాలని అంతవరకు మినిమం టైం స్కేల్ అందించాలని రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు అందులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం మొదటిరోజు సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో మున్సిపల్ పార్కు ధర్నా సెంటర్ దగ్గర నిరసన చేపట్టారు. గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసనలో భాగంగా అప్పటి పీసీసీ అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డి మేము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో మీ సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు మీరు ఇచ్చిన హామీ ని నెరవేర్చాలంటూ నిరవధిక సమ్మె చేపట్టారు. కెజిబివి ఎస్ఓ శాలిని మాట్లాడుతూ మాకు ఉద్యమం ఎంత ముఖ్యమో మా విద్యార్థినిలు భద్రత మరియు బాధ్యత కూడా అంతే ముఖ్యం కావున జిల్లాలోని 11 మండలాల కెజిబివి ఉద్యోగులు సమ్మెలో ఉన్న విద్యార్థినిలకు ఇబ్బందులు కలగకుండా డ్యూటీ టీచర్లు ఉంచి సమ్మెలో పాల్గొనటం జరుగుతుంది అని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు ఎల్లాగౌడ్, ప్రధాన కార్యదర్శి అల్తాఫ్, ఎస్ఓలు శాలిని, గంగమ్మ,ఎంఐఎస్ రత్నమాల,సరస్వతి, సిఆర్పి రాజు, శివకుమార్, నారాయణ పవర్, నాగేందర్, పిటిఐలు వెంకన్న, రఘువీర్, మనోహర్, రాజేష్, రవి, ఐఈఆర్పి తిమ్మప్ప, శ్రీనివాస్ లు పాల్గొన్నారు జిల్లాలోని సిఆర్పిలు,కెజిబివి ఉద్యోగులు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు,ఎమ్మార్సి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్‌లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట పెద్దకొత్తపల్లి ఎంపీడీవో నాగేంద్రం, తాసిల్దార్ జె కే మోహన్, డిప్యూటీ తాహసిల్దార్ రమేష్, అధికారులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ను కలిసిన పండిత్ రావు



**వంగూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండితు రావు గురువారం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పండితరావు ఈ ప్రాంత రైతాంగ వ్యవసాయ రెవెన్యూ సమస్యల గురించి వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి సభ్యులు కేవీఎన్ రెడ్డి తో చర్చించినట్లు తెలిపారు. ధరణి లో గల లోపాల వలన కొంతమంది రైతులు ఇబ్బంది పడుతున్నట్లు వారి దృష్టికి తెచ్చినట్టు తెలిపారు. గతంలో మాదిరిగా ప్రతి సంవత్సరం రెవిన్యూ అధికారులు రైతుల రికార్డులను సరిచేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలి - గ్రౌండ్ పాఠశాలల్లో పురుగుల అన్నం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోనీ గ్రౌండ్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనంలో పురుగులు రాళ్లు రావడంతో పిడిఎస్ యు నాయకులు విద్యార్థులతో కలిసి ఆందోళనచేసి మళ్లీ అన్నం వండి పెట్టడం జరిగింది పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రభుత్వ పాఠశాలలో పురుగులు రాలు రావడం సిగ్గుచేటు అన్నారు దీనివల్ల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని వెంటనే అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనములో నాణ్యత పాటించాలన్నారు ఒకవేళ లేని పక్షాన పిడిఎస్‌యు ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మెల్యే ఇంటి ముందుకూడా ధర్నాలు చేయడానికి కూడా సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కమిటీ సభ్యులు పార్వతి, సాగర్ నాయకులు విష్ణు, రేణుక, అంజి, వైశాలి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల కోసం పనిచేయని కాంగ్రెస్ నాయకులు

# బిఆర్ఎస్ పార్టీని వక్రీకరించడం సిగ్గుచేటు

- ఆధారాలు లేని ఆరోపణలతో కేసులు చేయించడం కాంగ్రెస్ నాయకుల అధికార దుర్వినియోగం
- రోడ్డు సౌకర్యాలలో భాగంగా నియోజకవర్గంలో బ్రిడ్జి నిర్మాణాలు
- 40పైగా చెక్ డ్యాములు ఏర్పాటుచేసి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసింది మాజీ ఎమ్మెల్యే
- మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి




**కొత్తకోట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఒత్తిళ్లకు లోబడి పోలీసులు తనని అక్రమంగా అరెస్టు చేశారని బిఆర్ఎస్ నాటేల్లి మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎద్దుల నాగేష్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెల్లిస్తున్న బోనస్ డబ్బులకు ఆశపడి ఇతర రాష్ట్రాల నుండి సన్న వడ్లు కొనుగోలు చేసి ఇక్కడ అమ్ముతున్నారనే నేపంతో మాజీ సర్పంచ్ ఎద్దుల నాగేష్ పై కుట్రపూరితంగా కేసు నమోదు చేయడం తగదని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం కొత్తకోట పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్తకోట మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఎద్దుల నాగేష్ దంపతులు ఇరువురు గ్రామ సర్పంచ్ గా బాధ్యతాయుతంగా గుడి నుండి బడి వరకు గ్రామ అభివృద్ధికి సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు చేసి గ్రామ అభివృద్ధికి పునాదిరాలుగా పనిచేసిన వారిపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ప్రజలకు ఎవరికీ ఎక్కడ ఎప్పుడు పనిచేయని నాయకులు నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చీరాగానే మండల కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులపై తప్పుడు వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత కేసులు చేయించడం సరికాదని విమర్శించారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలన అభివృద్ధిని తప్పు పట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ వడ్ల వ్యాపారమని నిందలు వేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడటం సబబు కాదన్నారు. ప్రస్తుతం మూడోసారి అధికారంలో ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం కష్టించి పంటలు పండించే రైతులకు గిట్టుబాటు ధరలు అందుబాటులో భాగంగా రైతు పండించిన పంటను ఏ రాష్ట్రంలోనైనా అమ్ముకోవచ్చు అనే చట్టాన్ని అమలు చేసిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా బిఆర్ఎస్ నాయకులను లొంగదీసుకోవలనే నేపథంతో నేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్బందులకు గురి చేయడంని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అనంతరం నాటవేల్లి గ్రామం మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు ఎద్దుల నాగేష్ మాట్లాడుతూ ఎదుగుదలను ఓర్వలేని కొందరు తను ఇతర రాష్ట్రాల నుండి వడ్లు కొనుగోలు చేసి తెలంగాణలో అమ్ముతున్నానని తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయ దురుద్దేశంతో పోలీసులచే అరెస్టు చేయించారని మండిపడ్డారు. తెలంగాణ చుట్టు పరిసర రాష్ట్రాల్లో తాను వడ్లు కొనుగోలు చేసి అమ్మినట్లయితే రాజకీయలకు దూరంగా సన్యాసం తీసుకుంటానని పేర్కొన్నారు. ఎవరైనా తప్పు చేస్తే వేలెత్తి చూపించి ఖండించే బిఆర్ఎస్ పార్టీ ఉద్యమాలతో ఏర్పడిందని.. అటువంటి పార్టీలో తప్పులకు తావులేదని.. ఎవరైతే తప్పుడు ఆరోపణలు చేస్తున్నరో వారు సమగ్రంగా విచారణ చేసి ఆధారాలతో బాధ్యతగా పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయించి దండింప చేయాలన్నారు. అలాగే ఏద్దైనా వడ్ల సంచుల వివాహం అధికారుల అనుమతులు టోకెన్ లేనిది లోపలికి రాదని సూపర్వైజర్ , సివిల్ సూపర్వైజర్ లు విచారణ చేయాలని పేర్కొన్నారు. మహబూబ్నగర్ జిల్లాకు నవోదయ గురుకుల పాఠశాల మంజూరు విషయంపై దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన విషయాలను ఉద్దేశించి మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ , మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ మాట్లాడారు. నవోదయ గురుకుల పాఠశాల ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిల కృషి కూడా ఉందని మహబూబ్నగర్ జిల్లాకు మంజూరైన గురుకుల పాఠశాలను దేవరకద్రలో ఏర్పాటు చేయాలని.. కాంగ్రెస్ ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఎంపీ డీకే అరుణకు విజ్ఞప్తి మేరకు తెలియజేశారన్నారు. అంతేకాకుండా గత బిఆర్ఎస్ పదేళ్ల పాలల్లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేసిన అభివృద్ధి చెక్ డ్యాములు , బ్రిడ్జి నిర్మాణాలు, సీసీరోడ్లు, డ్రైనేజీలు, ప్రజా సంక్షేమ పథకాలు వంటి వాటిని కూడా వక్రీకరిస్తూ మాట్లాడడం సరికాదన్నారు. అలాగే కొత్తకోట , భూత్పూర్ మున్సిపల్ పట్టణంలో 40 కోట్ల నిధులు తీసుకువచ్చి రోడ్డు డివైడర్లతో పాటు స్మశాన వాటికలు బాలుర ఉన్నత పాఠశాల , ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం , బస్తీ దావకాన , పల్లె పట్టణ ప్రకృతి వనాలు వంటివాటిని అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే ఆలదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ , మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ , మాజీ సిడిసి చైర్మన్ బిసం చెన్నకేశవరెడ్డి , 11వ వార్డు ఇన్చార్జ్ నారమాన్ అయ్యన్న , మాజీ సర్పంచ్ అధ్యక్షులు ఎద్దుల నాగేష్ , రాణీ పేట శ్రీనివాసులు యాదవ్ , కౌన్సిలర్ నాగన్న సాగర్ , రాములు యాదవ్ , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వసిన్ ఖాన్ , మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్ , యూత్ నాయకులు శ్రీనివాస్ జి , యువ నాయకులు సాదిక్ , షకీల్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంత మార్కెట్ కాలనీవాసులను ఆదుకోండి - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి ప్రేమ దాస్



**ఆలంపూర్ మేజర్‌న్యూస్:** 2009లో వచ్చిన వరదల వల్ల అలంపూర్ సొంత మార్కెట్ కాలనీ వాసులు చాలా నష్టపోయారని వారిని ఆదుకోవాలని గురువారం రోజు అమ్మ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మి నారాయణకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి ప్రేమ దాస్ వినతిపత్రం అందజేశారు . అలంపూర్ పట్టణానికి వరదలు వచ్చి దాదాపు 15 సంవత్సరాలు అవుతుందన్నారు. వరదల వల్ల పట్టణంలో ఉన్న సంత మార్కెట్ కాలనీవాసులందరూ సర్వం కోల్పోయారని తెలిపారు. 15 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా న్యాయం జరగలేదన్నారు. 2009 అక్టోబర్ రెండవ తేదీన వచ్చిన భయంకరమైన వరదల వల్ల అలంపూర్ సొంత మార్కెట్ కాలనీవాసులతో పాటు అల్లంపూర్ ప్రజలు కూడా చాలా నష్టపోయారని ఇప్పటివరకు ఏ ఒక్కరికి ఏ ప్రభుత్వం కానీ, ఏ నాయకులు, అధికారులు, న్యాయం చేయలేదని అన్నారు. సొంత మార్కెట్‌కాలనీ వాసులు చాలా ఇబ్బందులను ఎదుర్కొని చాలీచాలని గృహాలలో పక్కనే ఉన్న వాగు నుండి కంపు వాసన తీవ్రంగా రావడంతో అట్టివాసనకు ఇబ్బందులు పడుతూ చాలామంది అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. 2009లో వచ్చిన వరదల వల్ల బాధితులకు గృహాలు నిర్వహిస్తామని 43 ఎకరాల పొలాలను ప్రభుత్వం అప్పటి అధికారులు కొనడం జరిగిందని అన్నారు. అనేకసార్లు వరద బాధితుల జాబితాను తయారు చేసి కంటి తుడుపుగా బాధితులకు పట్టాలు ఇస్తామని అటు అధికారులు ఇటు ప్రభుత్వం పాలించే నాయకులు బాధితులను మోసం చేస్తున్నారని అన్నారు. ఎమ్మార్పీఎస్ నా బాధితుల తరఫునుండి అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ప్రస్తుతం ఉన్న అధికారులు కూడా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రభుత్వం మరియు అధికారులు ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్ర ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ప్రజల తరఫున ధర్నాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. 2009లో వచ్చిన వరదల వల్ల అలంపూర్ పట్టణంలో ఉన్న సంత మార్కెట్ కాలనీవాసులు వివిధ రకాలుగా నష్టపోయారని అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఆఫీసర్‌కి వివరించారు. సంత మార్కెట్ కాలనీ వాసులందరికీ న్యాయం చేయాలని కోరారు.ఈ సమస్య పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ వారికి హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో రేపల్లె దేవదాసు , జయన్న పాల్గొన్నారు.

## ఈ నెల 17 న నిర్వహించే సీఎం కప్ టోర్నమెంట్ కు అన్ని ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా డిసెంబర్ 17వ తేదీ నుంచి నిర్వహించబోయే జిల్లాస్థాయి ఆటల పోటీలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి సీఎం కప్ ఆటల పోటీల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా డిసెంబర్ 17వ తేదీ నుంచి నిర్వహించబోయే జిల్లాస్థాయి ఆటల పోటీలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే గ్రామ, మండల స్థాయిలో ఆటల పోటీలు పూర్తయ్యాయని, అక్కడ గెలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో డిసెంబర్ 17, 18, 19 తేదీల్లో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో పాల్గొనున్నట్లు చెప్పారు. క్రీడల నిర్వహణకు సంబంధించి వ్యాయామ ఉపాధ్యాయులను కేటాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. అదేవిధంగా, క్రీడలు నిర్వహించబోయే ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ క్రీడలను విజయవంతం చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## - మండల పశు వైద్యాధికారి జీసన్ అలీ



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి సన్ అలీ రైతులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని కేశవాపూర్ గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ వైద్య శిబిరాలలో పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించడంతోపాటు ఉచిత మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించడం జరిగిందన్నారు. దూడలకు నట్టల నివారణ మందులను తాపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, పశు వైద్య సిబ్బంది ప్రశాంత్, శ్యాముద్దీన్, గోపాలమిత్ర సూపర్వైజర్ వాసుదేవ్, గోపాల మిత్రులు రామకృష్ణ, వెంకోజీ, రాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ డీకే అరుణను కలిసిన శివ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవ బృందం అధ్యక్షుడు శివ కుమార్ సోమవారం ఢిల్లీలో పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒకటే దేశం ఒకటే ఎన్నికలు పై చర్చించి, దేశంలో ఒకేసారి ఎన్నికలు జరగడం వలన కలిగే లాభాలు పై శివకుమార్ ఎంపికి వివరించినట్లు తెలిపారు, వివిధ రాష్ట్రాల నుంచి సేవ రంగంలో కృషి చేస్తున్న యువత అంత "సంవిధాన్ సపోర్ట్ " అనే బృందంగా కలిసి దేశం మొత్తం లో ఉన్న పార్లమెంట్ సభ్యులను పార్టీలకు అతీతంగా కలిసి ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంవిధాన సపోర్ట్ సభ్యుడు మౌళి కిషోర్ తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాచూర్ గ్రామంలోని ముదిరాజ్ కులస్తుల భవన నిర్మాణానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ 5 లక్షల రూపాయల నిధు లను మంజూరు చేశారు.మంజూరు పత్రాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు గున్నెల్ల శ్రీనివాస్ ముదిరాజ్ కులస్తులకు అంద జేశా రు.5 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి కి ముది రాజ్ కులస్తులు కృత జ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కమ లయ్య రమేష్ వెంకటేష్ చెట్ల శ్రీశైలం .చంద్ర య్య .కాశన్న. బాల కిష్టయ్య వెంకటయ్య. రాజు. వెంకటయ్య. కుమార్. శ్రీనివాస్. రాస్కె జంగయ్య. కృష్ణయ్య. ఆనంద్ . నవీన్ తది తరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక చేయూత



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** సామజిక బాధ్యత స్వచ్ఛంద సేవ సంస్థ క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక చేయూత ఆర్థిక చేయూత అందించి అండగా నిలబడింది. జిల్లా కేందటంలోని గంజిపేటకు చెందిన కె.రాజు సెంట్రింగ్ వర్క్ చేసుకొనే వాడు. గత సంవత్సరం క్రితం నోటి క్యాన్సర్ రావడం తొ పని చేసుకునే పరిస్థితి లేక ఇంటికే పరిమితమయ్యాడు. ఈయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇప్పటికే ట్రీట్మెంట్ కోసం చాలా ఖర్చులు అయ్యయని హాస్పిటల్ ఖర్చులు, ఇంటిపోషణ కష్టంగా మారింది. దీనితో హాస్పిటల్ ఖర్చుల కోసం సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్‌ను విజ్ఞప్తి చేయగా.. గురువారం గంజిపేటలోని వారింటికి టీం సభ్యులు వెళ్లి పరామర్శించారు. రూ. 40,301 ఆర్థిక సహాయం అందజేశారు. మెహన్, గంజిపేట శంకర్, మురళి, వెంకట్రాముడు, బెంజమేన్, నాగరాజు, అయ్యన్న, నాగేష్, కాజా, రామన్న, సంజీవ్, అశోక్ పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గ్రూప్-2 పరీక్షలను పగడ్బందీగా, ప్రశాంతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈనెల 15,16 తేదీలలో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశం లో కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 2 పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.గ్రూప్ - 2 పరీక్షలను 15,16 తేదీలలో నాలుగు దఫాలుగా నిర్వహించడం జరుగుతుందని ఉదయం 10:00 గంటల నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్ లలో రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు 8,722 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలియజేశారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు గాను 25 మంది చీఫ్ సూపరింటెండెంట్లు,25 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లు,5 మంది రూట్ ఆఫీసర్లు,5 జాయింట్ రూట్ ఆఫీసర్స్,5 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 26 అబ్జర్వర్స్,74 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు.పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా,తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు. ప్రతిచీఫ్ సూపరింటెండెంట్‌వారీ పరీక్షా కేంద్రంలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. పరీక్షా సమయానికి ముందుగా ప్రశ్నపత్రాలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిటింగ్ స్క్వాడ్ అధికారులు పరీక్షా కేంద్రంలో మాలీప్రాక్టీసు లేదా అనధికార కార్యకలాపాలను కాకుండా చూసుకోవాలన్నారు. ప్రతి అధికారికి ఐడీ కార్డు ఉండాలి,ఐడీ కార్డ్ లేని వ్యక్తులను పరీక్షా కేంద్రంలో అనుమతించరాదని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్, టాయిలెట్స్, తాగునీరు, తదితర మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు. పరీక్షలు జరిగే సమయాల్లో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని తెలిపారు.ఆలస్యం అయిన వారికి ఎట్టి పరిస్థితులలో పరీక్ష హాల్లో అనుమతించబడదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్ లు, చేతి గడియారాలు తీసుకోరాకూడదని తెలిపారు.అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన తర్వాతనే కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు.పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు.పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అన్నారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని అన్నారు.పరీక్ష ప్రారంభం నుంచి ముగింపు వరకు అన్ని పద్ధతులు పాటించి జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎ.ఆర్ డి.ఎస్పీ టి.నరేందర్ రావు, రీజినల్ కో-ఆర్డినేటర్ రామ్మోహన్, చీఫ్ సూపరింటెండెంట్లు, నోడల్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వార్డ్ అధికారులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతతో ప్రకృతికి దగ్గరగా పరిశోధనలు

## - జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను 5000 మంది విద్యార్థుల సందర్శన - డిఇఓ డిఇఓ రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయని డిఈవో రమేష్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలను గురువారం నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల విద్యార్థులు దాదాపుగా 5000 మంది విద్యార్థులు గురువారం ఎగ్జిబిట్లను తిలకించారని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. ప్రదర్శనలు వాటికి సంబంధించిన వివరాలను విద్యార్థులు, గైడ్ టీచర్లు తిలకించేందుకు వచ్చిన విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, విద్యార్థులు తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని అన్నారు. ప్రకృతి గురించి తెలుసుకోవడమే 'సైన్స్' అని, సమాజం గురించి తెలుసుకోవడం 'సోషల్ సైన్స్' అని పేర్కొన్నారు. ప్రకృతికి దగ్గరగా పరిశోధనలు జరుగాలని అభిప్రాయపడ్డారు. సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలన్నారు. అసొంలోని గౌ హతిలో జరిగిన 49వ జాతీ య బాల వైజ్ఞానిక్ ప్రదర్శన-2022 పోటీలో పాల్గొని ప్రతిభకనబర్చిన విద్యార్థులు లావుడ్యా నిహారిక, కమ్మగాని శ్రీవిద్య, రాణియా జోహా ను కలెక్టర్ శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 16 ఆర్గనైజింగ్ కమిటీల బాధ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరచుకోండి : సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి



**లింగాల మేజర్ న్యూస్:** రైతులు దళారులను ఆశ్రయించి మోస పోకుండా వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరచుకొని మంచి లాభాలు గడించాలని సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన లింగాలలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి సీఈవో పాండు ద్వారా వివరాలను అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల మాటలు నమ్మి మోసపోకుడదని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వెల్లడించారు. రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకూడదని రైతులకు అందుబాటు లో కొనుగోలు కేంద్రాలు ఉండే విధంగా మండలంలో 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో లింగాల అంబటిపల్లి, జిలుగుపల్లి, అవుసలికుంట గ్రామాలలో సింగిల్ విండో ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మిగతా నాలుగు కొనుగోలు కేంద్రాలు మహిళ సమాఖ్య కు కేటాయించినట్లు వెల్లడించారు. దళారుల మాటలు నమ్మి మోసపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర ఇస్తున్న కొనుగోలు కేంద్రాలలో విక్రయించి అధిక లాభాలు గడించాలని రైతులకు సూచించారు. రైతులకు మద్దతు ధరగా ఈ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ.2320, బి గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2300 ప్రకటించిందని అన్నారు. ప్రభుత్వం సన్నాలకు రూపాయలు 500 బోనస్ ఇస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రాలలో రైతన్నల ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వాని బంధనాలను పాటిస్తూ రైతుల నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు సకాలంలో డబ్బులు అందే పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో పాండు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

## - జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డాక్టర్ యం.ప్రియాంక



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యార్థులకు మెరుగైన ఆహారం, మంచి విద్యను అందిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డాక్టర్ యం.ప్రియాంక అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గట్టు మండలం మాచర్ల ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం గట్టు మండలంలోని బోయలగూడెం ఎం పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలోని 9, 10 వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, మోటివేషన్ క్లాసెస్ నిర్వహించారు. పదవ తరగతి పాస్ అవ్వడానికి పాటించాల్సిన మెలకువలు విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.అలాగే పాఠశాలలోని వంటగదిని పరిశీలించి పారిశుద్ధ్యం పై ఆరా తీశారు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మెరుగైన ఆహారం, విద్య అందించాలని త్రాగునీటిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ అధికారి నర్సింహులు, జిల్లా కోఆర్డినేటర్ జ్యోత్స్న, ఐసిపిఎస్ కౌన్సిలర్ సురేష్, హెచ్ ఎం శ్రీధర్ రెడ్డి మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రుక్మద్దీన్ మరణం పార్టీకి తీరని లోటు

### -మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రుక్మద్దీన్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రుక్మిద్దీన్ గత వారం రోజుల కింద గుండెపోటుతో మరణించారు, గురువారం ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జీడిపల్లి గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. జైపాల్ యాదవ్ మాట్లాడుతూ రుక్మదిన్ గ్రామ సర్పంచిగా ఎన్నో సేవలు అందించాడని, సేవలను గుర్తించి మండల కోఆప్షన్ సభ్యునిగా అవకాశం ఇచ్చామని తెలిపారు, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కో ఆప్షన్ మెంబర్ మనోహర్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కల్పన కృష్ణయ్య, ఉప సర్పంచ్ కాజా, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వట్టెపుకిషోర్, తాండ్ర తిరుపతి, వట్టేపు గణేష్ ఉన్నారు.

## పిల్లలపై వేధింపులను అరికడదాం

### - ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** పిల్లల పై వేధింపులను అరికడదామనీ కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్. అన్నారు. గురువారం తెల్కపల్లి మండల పరిధిలోని ఆలేరు. పెద్దూర్ గ్రామాలలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యం తో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు కపడుదం. పిల్లల అక్రమ రవాణా.బాల్య వివాహాలు నిర్మూలిదామని అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల పై వేధింపులు జరుగుతే 7 సం,, జైలు శిక్ష పడుతుంది అని అన్నారు. బాల్య వివాహాలు లేని గ్రామంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ కోరారు. ఎక్కడైనా పిల్లల ఆక్రమ రవాణా కు గురి అయిన. వెంటనే ట్రోల్ ఫ్రీ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కూ తెలియ జేయాలని తెలిపారు. ఈ కార్యక్రమము లో కోనేరు సంస్థ కమునిటీ మొబిలెజర్ రజిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 14న టీఎస్‌యుటిఎఫ్ జిల్లా మహాసభలు

**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటిఎఫ్) మహబూబ్ నగర్ జిల్లా మహాసభలు రేపు జడ్చర్ల పట్టణంలో నిర్వహిస్తున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కే.రవికుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ మీటింగ్ హాల్లో జరిగే మహాసభలకు స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ముఖ్యఅతి థిగా హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం భారత రాజ్యాంగం- విద్య-సవాళ్లు అంశంపై విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని,ముఖ్య వక్తగా ప్రముఖ విశ్లేషకులు మిరియం వెంకటేశ్వర్లు,జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ గ, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య,రాష్ట్ర కార్యదర్శి ఎం, రాజశేఖ ర్ రెడ్డిలు హాజరవుతున్నారని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుండి జరిగే ప్రతినిధుల సభలో జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

## ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నిన్న బుధవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ )నవాబుపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఈనెల17న హైదరాబాద్ లో వివిధ ఉపాధ్యాయ సమస్యలపై జరిగే"ధర్మాగ్రహ దీక్ష పోస్టర్"ను ఆవిష్కరించడం జరిగింది.ఈకార్యక్రమంలో తపస్ మండలశాఖ అధ్యక్షులు డి.సుధీర్,మండల గౌరవ అధ్యక్షులు ప్రకాష్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు,మండల ఉపాధ్యక్షులు మాణికుమార్,మండల కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి రాజమురయ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

### - 17న రథోత్సవం ఆకర్షనీయంగా ఆలయం ముందు ఆంజనేయస్వామి విగ్రహం





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామంలో వెలసినటువంటి ప్రజల ఆరాధ్య దైవంగా కొలిచే భక్తుల ఇలవేల్పు ఇంటి దైవం అయినటువంటి శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్స వాలు నేటి నుండి 17వ తేదీ వరకు. ప్రారంభం సందర్భంగా. ఈ బ్రహ్మోత్సవాలకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకునేందుకు ముగ్గురు తీర్చుకునేందుకు వస్తారు. ఈ యొక్క బ్రహ్మోత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ఆలయ ఈవో. నిర్వాహకులు స్థానికులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ యొక్క ఆలయానికి 400 ఏళ్ల చరిత్ర ఉంది. కావున ముఖ్యంగా ఈసారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులకు ప్రజలకు ఆకర్షణీయంగా ఆలయం గోపురం ముందు. ప్రజలకు భక్తులకు అండగా నేను ఉన్నానంటూ.. ఆంజనేయ స్వామి విగ్రహం. ఏర్పాటు చేశారు విగ్రహ దాతలు గ్రామ.మాజీ ఎంపిటిసి.దంపతులు.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు.13.నా. ధ్వజారోహణం. పంచామృత అభిషేకం అలంకరణ.. హనుమంత వ్రతం పవన హెూమం. సాయంత్రం శ్రీనివాస కళ్యాణం రాత్రికి హంస వాహన సేవ ..14.న పంచామృత అభిషేకం అలంకరణ రాత్రికి అశ్వవాహన సేవ ప్రభుత్వామ్ నిర్వహించనున్నారు 15.న. పంచామృత అభిషేకం మహాలంకరణ రాత్రికి గజవాహన సేవ రథోత్సవం 16.న.పంచామృతాభిషేకం అలంకరణ పనులకు సేవ 17.న.పల్లకి సేవతో కార్యక్రమాలు.. కొనసాగుతాయి ఈ బ్రహ్మోత్సవాల్లో ఒక కన్నుల పండుగ అంగరంగ వైభవంగా జరిపిస్తారు భక్తులు తెల్లవారుజామున పుష్కరణలు స్నానాలు చేసి దాసంగాలను ఆచరించి స్వామివారికి తీపి నైవేద్యాలను స్వీకరించుకుంటారు.అని ఆలయ చైర్మన్ ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.





## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలంలోని దేవుని తిరుమలాపురం గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి వరిధాన్యాన్ని తేమశాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వం సన్న రకం వడ్లకు క్వింటాల్కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున రైతులు ఎవరు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని, సూచించారు. తేమ శాతం సరిగ్గా ఉన్నా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, అధికారులను ఆదేశించారు. సమయానికి లారీలు వస్తున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు .దొడ్డు రకం వరి ధాన్యం సంచులపై , దొడ్డు రకం ధాన్యం గుర్తు,సెంటర్ నెంబర్ మార్కింగ్ వేయాలని, తద్వారా మిల్లు యజమానులకు ఎలాంటి సమస్య లేకుండా ఉంటుందని వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట పెద్దకొత్తపల్లి తహసిల్దార్ జె కె మోహన్, డిప్యూటీ తహసిల్దార్ రమేష్, అధికారులు రైతులు తదితరులు ఉన్నారు.

## టియు డబ్ల్యూ (జేఐజేయు) మిడ్జిల్ మండల నూతన కార్యవర్గం కమిటీ ఎన్నిక

### - మిడ్జిల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాల్ రెడ్డి ఆధ్వర్యంలో



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో గురువారం జరిగిన పత్రిక విలేకరుల సమావేశం లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ మిడ్జిల్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలో జడ్చర్ల నియోజకవర్గం అధ్యక్షుడు నరేందర్ గౌడ్,జడ్చర్లవెలుగుపత్రిక ఇన్చార్జి వెంకటయ్య, మిడ్జిల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది .కమిటీ అధ్యక్షులుగా ఎన్నం మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా అశోక్ కుమార్, ఉపాధ్యక్షులుగా భీమ్‌రాజ్, శ్రీనివాసులు, కార్యద ర్శులుగా శేఖర్, వై శ్రీనివాసులు, శ్రీను నాయక్, కార్యవర్గ సభ్యులుగా రాఘవేంద ్ర్ రెడ్డి , యండి.నిరంజన్,మల్లేష్, నిస్సర్, కేశవ్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జడ్చర్ల వెలుగు పత్రిక ఇంచార్జ్ వెంకటయ్య మాట్లాడుతూ సమాజంలో పత్రికా విలేకరుల పాత్ర చాలా కీలకమైనదని, ప్రజా సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకపోవడంలో బాధ్యతతో మెలగాలని ఆయన అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడల విజేతలకు బహుమతుల అందజేత



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గత రెండు రోజులుగా జరిగిన సీఎం కప్ క్రీడల పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బహుమతులను అందజేశారు. సీఎం కప్ పోటీల విజేతలకు ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ భాస్కర్ సింగ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి లు విజేతలకు బహుమతులను అందజేశారు. కబడ్డీ పోటీలలో నాగల్ కడుమూరు విద్యార్థులకు మొదటి బహుమతి, సింగంపేట విద్యార్థులకు ద్వితీయ బహుమతి, బాలికల కబడ్డీ పోటీలలో అమరచింత జట్టుకు మొదటి బహుమతి, ఈర్లదిన్నె జట్టుకు రెండవ బహుమతి, ఖోఖో, వాలీబాల్, ఫుట్బాల్ పోటీలలో అమరచింత విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నట్లు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోసిరి గారి విష్ణు, శ్యామ్, జగదీశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## షీ టీం లపై అవగాహన వాగ్దేవి జూనియర్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన



**పాలమూరు మేజర్ న్యూస్:** డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో షీ టీం లు అందిస్తున్న సేవలపై వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్,సోషల్ మీడియా వేధింపులు,మహిళల అక్రమ రవాణా, బాలల దుర్వినియోగం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, చైల్డ్ లైన్ 1098, బోండెడ్ లేబర్ పోస్కో చట్టం, వేధింపులు, గుడ్ టచ్,బ్యాడ్ టచ్,యాంటీ-ర్యాగింగ్, సెల్ఫ్ డిఫెన్స్, సైబర్ క్రైమ్ అంశాలపై షీటీమ్ అందిస్తున్న సేవలు వివరించారు.కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఏజాజుద్దీన్ సర్, భరోసా ఇన్చార్జి డబ్ల్యూ ఎస్ ఐ సుజాత, షీ టీం సభ్యులు కళాశాల కరెస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయికి ఎన్నికైన సాయి చరణ్ తేజ్



**నవాబుపేట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న,సాయి చరణ్ తేజ్ కేశవరావుపల్లి గ్రామానికి చెందిన బిస కృష్ణయ్య బిస కేసమ్మల కుమారుడు మ్యాథమెటిక్స్ (గణిత శాస్త్రం) టాలెంట్ టెస్ట్లో రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యాడని పాఠశాల జిహెచ్ఎం శ్రీకాంత్ తెలిపారు. నేషనల్ (గణితశాస్త్రం)మ్యాథమెటిక్స్ డే సందర్భంగా తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం మహబూబ్‌నగర్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్లో బి.సాయి చరణ్ తేజ్ అత్యంత ప్రతిభ కనబరిచి మూడవ స్థానంలో నిలిచారని వారు అన్నారు.నవాబుపేట మండల కేంద్రంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో మండల టాపర్ గా నిలిచి జిల్లా స్థాయికి ఎన్నిక అయినారని తెలిపారు.ఈనెల18న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నిక అయినట్లు తెలిపారు. మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టులో కొల్లూరు పాఠశాల జిల్లా మూడో స్థానంలో నిలిచిన సాయి చరణ్ తేజ్ ను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్, కేశవరావుపల్లి మాజీ సర్పంచ్ రజిని రమేష్ యాదవ్, కొల్లూరు మాజీ సర్పంచ్ మంచికంటి సౌజన్య రఘు గుప్తా, కేశవరావుపల్లి పెద్దలుశ్రీనివాస్ యాదవ్, యాదయ్య, పాపయ్య, రాజు, యాదయ్య, సత్యం, పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు సాయి చరణ్ తేజ్ కు అభినందనలు తెలిపారు.

## పల్లె దవాఖాన విధులపై విద్యార్థులకు అవగాహన



**కృష్ణ మేజర్ న్యూస్ :** పల్లె దవాఖాన (ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ) విధులపై మూడవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం మండల పరిధిలోని కున్సి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ అధ్వర్యంలో 3 వ తరగతి విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం లెస్సన్ లో భాగంగా స్థానిక పల్లె దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వర్తించే విధులు ప్రథమ చికిత్స,చిన్నారులకు పల్స్ పోలియో, నులిపురుగుల నివారణ మాత్రలు, ఐరన్ బిల్లలు, చిన్నారులకు టీకాలు,గర్భస్థ శిశువు నుండి వయోవృద్ధులు వరకు పలు వైద్య సేవలు అందిస్తున్నట్లు విద్యార్థులకు ఏఎన్ఎం రామేశ్వరి వివరించారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రభుత్వం పల్లె దవాఖాన గా మార్చి గ్రామలోనీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు సూచించారు. విద్యార్థులకు లెసన్ లో భాగంగా ఉప కేంద్రానికి సంబంధించి పలు సేవలను ప్రత్యక్షంగా విద్యార్థులకు అవగాహన కల్పించిన్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. దూర భారం తగ్గించి పల్లె దవాఖానాలతో గ్రామాల ప్రజలందరికీ సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు, పరీక్షలు ఉచితంగా అందించేందుకు పల్లె దవాఖానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, ఉపాధ్యాయులు పద్మాలత దేవి,అనిత, అశోక్, విద్యార్థులు రితిక ,స్వప్న, శ్రావణి ,విజయలక్ష్మి, ప్రణీత్,శివరాజ్, శివ, హనుమస్వామి, వెంకటేష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే పడమటి అంజన్న



**- నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం, ఈనెల 15న రథోత్సవం, 16న పాలఉట్లు**

**- గతంలో ఎన్నడూ లేని రీతిలో స్వాగత తోరణాలు**











**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలసిన శనిదోష, అపమృత్యు దోష పరిహారకుడు, జాంబవంతుల వారిచే ప్రతిష్టించబడిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభమై ఈనెల 19 వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. 13న అంకురార్పణము, ధ్వజారోహణం, అలంకారోత్సవం, 14 న పవమాన హెూమం, నెమలి వాహన సేవ, ప్రభోత్సవము, 15న పల్లకి సేవ, రథోత్సవం, 16న హంస వాన సేవ, పాల ఉట్లు, 17న చక్ర తీర్థ స్నానం, అశ్వవాహన సేవ, 18న ఉష్ట్ర వాహన సేవ, 19న కల్పవృక్ష వాహన సేవ కార్యక్రమాలు జరగనున్నాయి. పడమటి ఆంజనేయస్వామి, భక్తితో కొలిచే భక్తులకు కొంగుబంగారమై బాసిల్లుతున్నారు. స్వయంగా జంభావంతుల వారి స్వామి వారిని ప్రతిర్చించారని ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తుంది. పక్షిమముఖ భంగిమలు స్వామి వారి విగ్రహం ఉండడం వల్ల శ్రీ పడమటి ఆంజనేయస్వామిగా భక్తులు పిలుస్తుంటారు. స్వామివారిని కొలిచే భక్తులకు కొంగు బంగారం బాధితుతున్నారు.

**జాంబవంతునిచే విగ్రహ ప్రతిష్టాపన :** ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రానికి 60 కిలోమీటర్ల దూరంలో కర్ణాటకలోని రాయచూరు 40 కిలోమీటర్ల దూరంలో మక్తల్ పట్టణంలోని ప్రధాన రహదారి 167 జాతీయ రహదారి పక్కన వెలిసిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి వారి సాక్షాత్తు జాంబవంతుల వారే ప్రతిష్టించినట్లు పురాణాలు ద్వారా తెలుస్తుంది స్వామివారిని జాంబవంతుల వారు పశ్చిమ ముఖ భంగిమలో ప్రతిష్టించడం వల్ల స్వామివారిని శ్రీ పడమటి ఆంజనేయస్వామి గా వ్యవహరిస్తున్నట్లు ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తున్నది. అంతేకాకుండా స్వామివారి విగ్రహం ఒకవైపుకు ఒరిగినట్లు (వంగి) కనిపిస్తుంది. పూర్వం స్వామి వారిని సేవించే అర్చకుడు పొట్టిగా ఉండడంవల్ల పూజాదికాలు నైవేద్యం సమర్పించడం కష్టంగా ఉండేదట అప్పుడు ఆ అర్చకుడు నిష్టతో ప్రార్థించి ఒక వైపుకు ఒరిగితే తప్ప నైవేద్యం పెట్టలేనని ప్రార్థించగా అప్పుడు స్వామి వారు ఒకవైపునకు పడమట దిక్కునకు ఒరిగినట్లు ప్రతీతి. అంతేకాకుండా సీతాదేవి అన్వేషణలో రాముని ఉంగరాన్ని తీసుకు వెళుతున్న భంగిమలో ఉండటాన్ని భక్తుల ప్రగాడ నమ్మకం.

**నేలపై ఎలాంటి ఆధారం లేకుండా మూలవిరాట్ ప్రతిమ :** ఇక్కడ వెలిసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి భారీ విగ్రహము భూమి పై ఎలాంటి ఆధారం లేకుండా నిల్చని ఉండటం విశేషం సుమారు పది అడుగుల పైనే ఉన్న స్వామివారి విగ్రహం ఎలాంటి ఆధారం లేకుండా ప్రవర్తించడం సాధ్యం కాదు కానీ ఇక్కడ స్వామివారి విగ్రహం ఇప్పటికి ఎలాంటి ఆధారం లేకుండా ఉందంటే నమ్మశక్యం కాదు గర్భ ఆలయంలో ఉన్న స్వామివారి విగ్రహానికి భూమికి మధ్య సన్నటి కట్టెపుల్ల ఆడించిన అటు ఇటు జరుగుతుంది దీంతో ఈ విగ్రహం ఎలాంటి ఆధారం లేకుండా ఉందన్న సత్యం అందరికీ అర్థమవుతుందని అర్చకులు పేర్కొంటున్నారు. కాగా ఇక్కడ స్వామివారి విగ్రహానికి విశేషమేమిటంటే నీడ ఏటవాలుగా స్వామివారి మూల విగ్రహానికి సూకకపోవడం మరో విశేషం

**ప్రత్యేక ఆకర్షణగా 33 అడుగుల హనుమంతుని విగ్రహం :** శ్రీ పడమట ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో 33 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ విగ్రహం 2016లో మండలంలోని అనుగొండ గ్రామానికి చెందిన కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి సమీక్ష దంపతులు పది లక్షల రూపాయల వ్యహంతో 33 అడుగుల భారీ ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు చేయించారు జాతీయ రహదారిపై ఆలయం ఉండటం వల్ల అనుమంతుని విగ్రహం వచ్చి పోయేవారికి ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తుంది.

**జాతర ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు :** మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచనల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశాం. ఈవో శ్యాంసుందరాచారి, మఖ్తల్.

# కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు

**- న్యూరో సర్జికల్స్ శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రత్యేకత - 24 గంటలు ట్రామా కేర్ సేవలు**

**- న్యూరో సర్జన్ డాక్టర్. ఎం. శ్రీనివాస్ రెడ్డి**



**పాలమూరు మేజర్ న్యూస్:** న్యూరో సర్జికల్ సేవలకు 100 శాతం నాణ్యమైన వైద్య సేవలు అందించడం తమ ప్రత్యేకత అని శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అందిస్తున్న వైద్య సేవల గురించి గురువారం సూర్య దినపత్రిక విలేకరితో ప్రత్యేకంగా మాట్లాడారు. జీవనశైలిలోవస్తున్న మార్పుల వల్ల ప్రతి మనిషి వివిధ రకాల జబ్బుల బారిన పడుతున్నాడు. శారీరక శ్రమ తగ్గడమే గాక మానసిక ఒత్తిడికి ఎక్కువగా గురి అవుతున్నారు. మితిమీరి మద్యపానం సేవించడం, స్మోకింగ్ చేయడం, ఆహార నియమాల్లో జాగ్రత్తలు పాటించకపోవడం వంటి కారణాలవల్ల బిపి,షుగర్ బారిన పడుతూ బ్రెయిన్ స్ట్రోక్, గుండె జబ్బులు బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంబీబీఎస్, ఎమ్మెస్, ఉస్మానియా యూనివర్సిటీలో ఎం సి హెచ్ న్యూరో సర్జరీ పూర్తి చేసుకుని 2013 లో శ్రీకృష్ణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశారు. పదేళ్ల వైద్య సేవల్లో 450 మందికి పైగా న్యూరో సర్జన్, 700 మందికి పైగా ఆర్తో సర్జన్లు, ఇతర ఆపరేషన్‌లు చేసినట్టు తెలిపారు. 24 గంటలు వైద్యులు అందుబాటులో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ట్రామా కేర్ సెంటర్ ద్వారా అత్యవసర సేవలు అందించడంతోపాటు, ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉన్న వారిని బతికించేందుకు తమవంతు పాత్ర పోషిస్తున్నారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ న్యూరో, అర్తో సర్జరీలు చేసి పలువురి ప్రాణాలు కాపాడుతూ రోగులు, బాధితులు, ప్రజల ఆధారాభిమానాలు చూరగొంటున్నారు. జనరల్ సర్జన్, కార్డియాలజీ, పల్మనాలజిస్ట్ ప్రత్యేక వైద్య నిపుణులతో పాటు ఇద్దరూ క్రిటికల్ కేర్ డాక్టర్లు,6 మంది వైద్యులతో మొత్తం 12 మంది వైద్యులు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారు. ఆపేరేషన్ థియేటర్లో అధునాతనమైన లాప్రోస్కోపీ, ఎండోస్కోపీ, మైక్రోస్కోపిక్, వెన్నుపూస ఆపరేషన్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అడ్వాన్స్ ఐసియు సేవలతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నారు. హైదరాబాద్ లో బ్రెయిన్ సర్జరీకి 25 లక్షలు పైగా ఖర్చు అయ్యే అవకాశం ఉందని తమ అస్పత్రిలో మాత్రం స్థానిక ప్రజల ఆర్థిక పరిస్థితి దృష్టిలో ఉంచుకొని ఐదు నుండి పది లక్షలలోపే చేయగలుగు తున్నామని పేర్కొన్నారు.వెంటిలేటర్ ఖర్చు తక్కువ అవుతుందని నిర్వాహకులు మధుసూదన్ రెడ్డి తెలిపారు. అత్యవసర వైద్యం, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అవసరాన్ని బట్టి ఆపరేషన్లు చేసి, వైద్యం అందించి ప్రాణాలు కాపాడుతున్నట్లు తెలిపారు.రోగి కోలుకున్న తర్వాత కుటుంబ సభ్యులు సంతోషంతో వైద్య ఖర్చులు చెల్లించి తమను అభినందించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఆర్థిక పరిస్థితిని చూడకుండా ప్రాణాపాయంలో ఉన్న వారిని బ్రతికించడమే ముఖ్యంగా ముందుకెళుతున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ నుండి కర్ణాటక నుండి సైతం రోగులు వైద్య సేవలు పొందుతున్నారు. రోగుల అవసరాలరిత్యా జడ్చర్ల పట్టణంలోనూ న్యూరో క్లినిక్ ఏర్పాటు చేశామన్నారు. రోగాల బారిన పడ్డ ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందించడం తమ లక్ష్యం అన్నారు. కళ్ళు తిరగడం, కాలు చేయి ఒకవైపు పడిపోవటం, మాటలు రాకపోవడం వంటి సమస్య ఉన్నప్పుడు వెంటనే వైద్యుల్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. సమస్య మొదలైన 4 గంటల లోపు ఆస్పత్రికి వస్తే చికిత్సల ద్వారా వెంటనే కోలుకునే అవకాశం ఉంటుందన్నారు. తమ దగ్గరకు వస్తున్న అత్యవసర చికిత్సలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురైన వారే వస్తున్నారని, మద్యం సేవించి ప్రమాదం జరిగిన వాళ్లే 90శాతం ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యపానం సేవించి ఎట్టి పరిస్థితులలోనూ డ్రైవింగ్ చేయవద్దని కోరారు. బైకు నడిపేవారు హెల్మెట్, కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పకుండా సీటు బెల్టు ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ముఖ్యంగా పిల్లలకు ఆటలు ఆడే అవకాశం కల్పించాలని, ప్రతి ఒక్కరూ వ్యాయామం, నడక, యోగ సాధన చేయాలని ప్రత్యేకంగా సూచించారు. తమకు ఇష్టమైన ఆట,పాటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, దీనివల్ల బీపీ, షుగర్ కంట్రోల్ లో ఉంటూ, ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు.

## విద్యారంగ సేవారత్న బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి విద్యా వాలంటీరికి 40, 000 రూ వితరణ



**నర్వ మేజర్ న్యూస్ :** నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామం లో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజు జరిగిన పేరెంట్స్ మీటింగ్‌లో భాగంగా ఉపాధ్యాయులు మరియు రాయికోడ్ గ్రామస్తుల ఆహ్వానం మేరకు పాఠశాలకు వెళ్లిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి నీ, పోయినా సంవత్సరం ఇచ్చిన విధంగానే ఈ సంవత్సరం కూడా విద్యా వాలంటీర్ ను ఇవ్వవలసింది గా విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు గ్రామస్తులు కోరగా ఈ విద్యా సంవత్సరానికి కూడా విద్యా వాలంటీర్ కి 40,000/- రూపాయలను ఇస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఉపాధ్యాయులు రాయికోడ్ గ్రామస్తులు బీజేపీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడా పోటీలల్లో ఉంటేనే మానసిక ఉల్లాసం

### - జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉంటుందని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌జ్యోతి అన్నారు. గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఆవరణలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, యువకులు, ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు.ఈ క్రీడల ద్వారా ప్రతిభ ఉన్న విద్యార్థులకు గుర్తింపు లభిస్తుందని ఆమె అన్నారు. పోటీలలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ స్పెషల్ ఆఫీసర్ వెంకటేష్, తహసిల్దార్ రాజు, ఎస్సై శివ నాగేశ్వర్, ఎంఈఓ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సత్యం గౌడ్, బంగారయ్య, మాజీ ఎంపిటిసి గౌస్ ,జహాంగీర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, మాజీ వార్డు సభ్యులు పర్వతాలు, ఉస్మాన్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కప్ మండల స్థాయి క్రీడలు



**మాగనూరు మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారము ప్రజా పాలన విజయోత్సవాల మండల స్థాయి క్రీడలు నిర్వహించరు. మండలంలోని యువతీ యువకులకు కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడలు నిర్వహించడం జరిగింది గెలుపొందిన క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ఎంపిడిఓ రహీమతూద్దీన్, ఎమ్మార్వో సురేష్ , ప్రధానోపాధ్యాయులు మురలీధర్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఆనంద్ గౌడ్ వాకిటి శ్రీను , మాజీ సర్పంచ్ రాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు వేణు , సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలం, వాకిటి అచ్యుత్, పిడిలు ,పిటిలు, ఉపాధ్యాయులు క్రీడాకారులు కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన కమిటీలు ఎన్నిక



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలం సిపూర్, కల్వాల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ నరేందర్ మోడీ, ఎంపీ డికె అరుణ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ సంక్షేమ పథకాలు వివరిస్తూ నర్వ మండల కమిటీ ల ఇంచార్జీలు కుర్వ సత్యం, రాంపురం నర్సిములు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎలక్షన్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలని నూతన బూత్ కమిటీ వేయడం జరిగింది. అధ్యక్షులు వాసు రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి కురుమూర్తి గౌడ్, కోశాధికారి రత్నాకర్ గౌడ్. కల్వాల్ గ్రామంలో.. అధ్యక్షులు బి సాయిలు, ప్రధాన కార్యదర్శి బి. గోపి కోశాధికారి బుగులు వెంకటయ్య కమిటీ వేయడం జరిగింది. బూత్ నూతన అధ్యక్షులను ప్రధాన కార్యదర్శిలను మండల ఇంచార్జ కురువ సత్యం సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వావిల్లా నరేందర్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బోయ కృష్ణయ్య. సిపూర్, కల్వల్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 14 న డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవము

### - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపీడీ తో కలిసి సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమంకు పండుగ వాతావరణంలో ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈనెల డిసెంబర్ 14న జిల్లాలో ఉన్న అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు ,సంక్షేమ హాస్టల్స్ , మోడల్స్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కేజీవీబీలలో డైట్ చార్జీలు పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షసమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో గోపాల్, డిఇఓ రమేష్ కుమార్ ,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కాజా నజీమ్ ఆలీ , జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రామ్ లాల్, ఎస్టి ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారి ఫిరంగి, డి సి ఓ లు, అన్ని మండలాల నుండి వచ్చిన ప్రిన్సిపల్స్, వార్డెన్లు, , ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవ ద్వారా మరో తొమ్మిది రకాల సేవలు అందుబాటులోకి

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఇప్పటివరకు తహసీల్దారు కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది ద్వారా అందుతున్న 9 రకాల సేవలను ఇక నుంచి మీ సేవ ద్వారా అందించేందుకు వీలుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మీసేవ కేంద్రాలు తగిన చర్యలు తీసుకోవాలని, పౌరులు,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు గురువారం ఒక ప్రకటన ద్వారా ఆదేశించారు. మీసేవాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు అందుబాటులోకి కొత్త సేవలను తీసుకువచ్చి, రాష్ట్ర ప్రభుత్వం సులభతరంగా ధ్రువ పత్రాలను అందుకోవడానికి కొత్తగా ప్రవేశపెట్టిన సేవలు, పరిపాలనా ప్రక్రియలను సులభతరం చేయడం ద్వారా జిల్లా ప్రజలు అవసరమైన ధృవపత్రాలు మరియు మెరుగైన ప్రయోజనాలు త్వరగా అందుతాయి అన్నారు. తొమ్మిది రకాల సేవలను జిల్లా ప్రజలకు సమర్థవంతమైన సేవలు మీసేవ అందించేలా చర్యలు చేపట్టి, అందుకు అనుగుణంగా పర్యవేక్షణ తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ఇ డిస్టిక్ మేనేజర్ నరేష్ కుమార్ ను అదనపు కలెక్టర్ కే సీతారామారావు ఆదేశించారు.

## భీష్మ రాజ్ పౌండ్ షాన్ రాజుకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

### - నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం : జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. గురువారం ఉదయం నారాయణపేట పోలీసుల ఆధ్వర్యంలో భీష్మ రాజ్ ఫౌండేషన్ సహాయంతో నారాయణపేట టౌన్ లో 5 లక్షల రూపాయలతో, 20 అధునాతన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నారాయణపేట పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే. రాజ్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులతో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. భీష్మ రాజ్ ఫౌండేషన్ సంస్థ జిల్లా ప్రజల రక్షణార్థం పోలీస్ శాఖకు 20 సీసీ కెమెరాలు డొనేట్ చేసినందుకు సంస్థ చైర్మన్, సభ్యులను అభినందించారు. ఇలాంటి సేవలు నారాయణపేట జిల్లాకు చాలా అవసరమని జిల్లా అభివృద్ధి చెందడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు ఇంకా చేయాలని కోరారుజిల్లాలో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో సహాయ సహకారాలు అందించిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ ను, సభ్యులను జిల్లా ఎస్పీ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సిఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు తిప్పన, బాలాజీ, సుదర్శన్ రెడ్డి, మాధవ్, శివరాజ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మిస్టరీగా మారిన చెంచు గిరిజనుడి అదృశ్యం

### - ఆచూకీ కోసం సిఐ నేతృత్వంలో పోలీసులు అడవిలో గాలింపు



**లింగాల,మేజర్ న్యూస్ :** అడవి ఉత్పత్తులు సేకరించడానికి వెళ్లిన చెంచు గిరిజన కూలి నిమ్మల శంకర్ గల్లంతై మిస్టరీగా మారినఘటనను ఛేదించి అతని ఆచూకీ కోసం అచ్చంపేట సీఐ రవీందర్ నేతృత్వంలోని పోలీసులు చెంచు గిరిజనులు,ఫారెస్ట్ అధికారులతో కలిసి గురువారం అడవిలో గాలింపులు జరిపిన అతని ఆచూకీ లభించలేదు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్ర పెంట గ్రామానికి చెందిన నిమ్మల శంకర్ శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తితో కలిసి సెప్టెంబర్ 28న అడవి ఉత్పత్తులు సేకరించడానికి సలేశ్వరం వెళ్లే దారి నుంచి ఎంద్రకాయ సేలిమి గుట్ట వైపుకు వెళ్లారు. సెప్టెంబర్ 28 శనివారం రాత్రి ఇద్దరూ అడవిలోనే పడుకున్నారు. ఉదయం లేచి చూసేగారు సరికి నిమ్మల శంకర్ నిపించకపోవడంతో కృష్ణ చుట్టుపక్కన వెతికిన లాభం లేకపోవడంతో అతను తిరిగి సెప్టెంబర్ 29 ఆదివారం సాయంత్రం ఎర్ర పెంట గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులకు తెలిపాడు. కృష్ణ ఇచ్చిన సమాచారం పోలీసులకు నిమ్మల శంకర్ కోసం కుటుంబ సభ్యులు ఆదివారం నుంచి అడవిలో వెతుకుతున్న ప్రయోజనం లేకపోవడంతో పోలీసులు ఫారెస్ట్ అధికారులకు సంప్రదించారు.అతని ఆచూకీ కోసం రెండున్నర నెలల నుండి పలుమార్లు చెంచు గిరిజనులు ఫారెస్ట్, పోలీస్ అధికారులతో కలిసి అడవిలో పలు చోట్ల డ్రోన్ పరికరాల సహాయంతో వెతికిన ఆచూకీ దొరకలేదు. బాధితుడికి భార్య నిమ్మల లక్ష్మమ్మ, ఐదుగురు పిల్లలు ఉన్నారు. అతని ఏమయ్యాడు తెలియక కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ ఉండడంతో స్పందించిన అచ్చంపేట సీఐ రవీందర్ అతని కోసం స్వయంగా అడవిలో పోలీసులు వివిధ చెంచుపెంటల చెంచు గిరిజనులతో కలిసి గాలింపు చర్యలను గురువారం పునః ప్రారంభించి నల్లమల అడవిలో పలుచోట్ల గాలించారు. అతని ఆచూకీ కోసం నల్లమల అడవిలో గాలింపు చర్యలను ముమ్మారం చేసినారు.

## విద్యుత్ షాక్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధం,

### - రూ,2 లక్షలు నష్టం ఆర్థిక సహాయం తహశీల్దార్,కె,ఎల్లన్న అందజేత





**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పల్లమర్రి గ్రామంలో విద్యుత్ షాక్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది గ్రామానికి చెందిన రామాంజనేయులు కుటుంబం పూరిగుడిసెలో నివాసం ఉంటున్నారు వీరు బుధవారం ఇంటికి తాళం వేసి వేరే గ్రామా నికి శుభకార్యానికి వెళ్లారు అర్ధరాత్రి విద్యుత్ షాక్ తో మంటలు రావడంతో చుట్టుపక్కల వారు కూడా గమనించలేక పూరి పూర్తిగా దగ్ధమైంది ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు రామాంజనేయులు ఇంట్లో టీవీ, సైకిల్, కుట్టు మిషన్, రూ, 50 వేల నగదు ఇంటి సామాగ్రి బట్టలు పూర్తిగా దగ్ధమైంది పూరి గుడిసె విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా రూ 2 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని రెవెన్యూ అధికారులు అంచన వేయడం జరిగింది గురువారం పూరిగుడిసె దగ్ధమైన సంఘటన చిన్న చింతకుంట తహసిల్దార్ కె , ఎల్లన్న కు సమాచారం అందడంతో తహసీల్దార్ హుటా హుటిన అక్కడకు చేరుకొని గుడిసె దగ్ధం పై గ్రామస్తులతో పూర్తి సమాచారం సేకరించారు గూడు లేక దీనస్థితిలో ఉన్న రామాంజనేయులుకు రూ,10 వేల ఆర్థిక సాయం 50 కేజీల బియ్యం తహసిల్దార్ ఎల్లన్న అందజేశారు విద్యుత్ షాక్ తో పూరి గుడిసె దగ్ధమైన సంఘటన విషయం ను స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రామాంజనేయులు ఆదుకుంటామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి తెలిపారు తహసిల్దార్ వెంట డిప్యూటీ తహసిల్దార్, చంద్రశేఖర్ మండల గిర్దవర్, శశికిరణ్, ధరణి ఆపరేటర్, ప్రశాంత్ గౌడ్ గ్రామస్తులు ఉన్నారు పూరి గుడిసె దగ్ధమైన విషయంను జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ కు నివేదిక సమర్పించడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు

## ఘనంగా తుల్జా భవాని వేడుకలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రాజు నాయక్ తండాలో తుల్జా భవాని వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా తుల్జా భవాని దేవతను వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణ గిరిజనుల చేసి గిరిజనుల సాంప్రదాయాలతో పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో, బిజెపి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు గోవిందు నాయక్, రాము నాయక్,బలునాయక్, చేరన్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రిమాండ్ బిఎస్సై శంషుద్దీన్



**చారకొండ, మేజర్ న్యూస్ :** చారకొండ మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో జరిగిన అవకతవకలకు సంబంధించి ఓ టెక్నికల్ అసిస్టెంట్ పై కేసు నమోదు రిమాండ్ తరలించినట్లు ఎస్సై సంశుద్దీన్ తెలిపారు. చారకొండ లో ఉపాధి హామీలో టిఏ గా విధులు నిర్వహించిన సంపత్ 18-12-2020 కంటే ముందు ఉపాధి హామీ పనుల్లో రూ. 6,50,902 అక్రమాలకు పాల్పడినట్లు 2023 నవంబర్ లో అప్పటి ఎంపీడీవో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటినుంచి సంపత్ పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. అతనిని నమ్మదగ్గ సమాచారంతో అదుపులోకి తీసుకొని గురువారం అచ్చంపేట కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై శంశుద్దీన్ తెలిపారు.

### ఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలి

**పాలమూరు మెజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని తెలంగాణా నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజీవ్ రెడ్డి, చంద్ర నాయక్గురువారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన ఉద్యోగులకు రావలసిన న్యాయమైన బకాయిలు, జిపిఎఫ్ లోన్స్ ,సరెండర్ లీవ్స్, మెడికల్ బిల్లులు, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉండడం వల్ల ఉద్యోగులు చాలా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను చెల్లించాలని పేర్కొన్నారు. అలాగే ఈ కుబేర వ్యవస్థను రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు.

## మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం కందూరు దేవాలయం సందర్శించి వారి మొక్కు తీర్చుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కందూరు శివాలయానికి వస్తామని మొక్కు కోవడం జరిగింది. దాన్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరము ఆయన సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రొయ్యల శివన్న మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, వనపర్తి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి కిరణ్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రొయ్యల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



**దామరగిద్ధ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామానికి చెందిన నడిమింటి ఆంజప్ప చెప్రస్ కు చెందిన ఒక లక్ష రూపాయల విలువగల కాడెద్దు చనిపోవడం జరిగింది. రోడ్డు వైండింగ్ పనులు జారుగుతుండడంతో ఆ ట్రాన్స్ పార్మర్ రోడ్డు పక్కనే అయింది. దీంతో రోడ్డు పక్కన ఇలాంటి సంఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉంది. భాధితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి రైతు ను ఆదుకోవాలని గ్రామ యువ నాయకులు కోతి విజయ్ జిల్లా ఎస్సి సెల్ యువనాయకుడు అభిలాష్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఎంఈఓ కు ఘనంగా వీడ్కోలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నిన్న గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎంఈఓ నాగ్యా నాయక్ అధ్యక్షతన జరిగిన, గత10 సంవత్సరాలుగా నవాబుపేట్ మండల విద్యాధికారిగా విధులు నిర్వహించి బదిలీపై మహమ్మదాబాద్ మండలం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులుగా వెళుతున్న రాజు నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మానికి ఎంపీడీవో జయరాం నాయక్, మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, అన్ని పాఠశాలల స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు వీడ్కోలు సమావేశంలో పాల్గొని రాజు నాయక్ ను ఘనంగా సన్మానిస్తూ, ప్రస్తుత ఎంఈఓ నాగ్యా నాయక్ కు స్వాగతం పలికారు.

### ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు దారుల ఇండ్లుపరిశీలన



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో గురువారం ఇంది రమ్మ కమిటీ. గ్రామ కార్య దర్శి ఆధ్వర్యంలో ప్రజా పాలన ఇందిరమ్మ దరఖాస్తులను ఇంటింటికి తిరిగి పరిశీలిం చారు. నిజమైన ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు .మాజీ సర్పంచ్ వెంకటమ్మ పంచాయతీ సెక్రటరీ మోతిలాల్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన కొన్నూరు విద్యార్థులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం పటిష్టంగా చేపట్టిన సీఎం కప్ టోర్నమెంట్ మండల స్థాయిలో కొన్నూరు బాలికలు వాలీబాల్ మొదటి బహుమతి కోకో మొదటి బహుమతి బాలురు బాలికలు వాలీబాల్ రెండవ బహుమతి బాయ్స్ 100 మీటర్ రన్నింగ్ మొదటి బహుమతి 200 మీటర్ రెండవ బహుమతి జూనియర్ 100 మీటర్ మొదటి బహుమతి 200 మీటర్ మొదటి బహుమతి మండలంలోనే కొన్నూరు యువత మరియు హై స్కూల్ విద్యార్థులు అత్యధిక బహుమతులు సాధించడంతో విద్యార్థుల పైన కొన్నూరు గ్రామ ప్రజలు అభినందించారు. విద్యార్థులకు సహకరించిన ఫ్రెండ్స్ యువజన సంఘం గేమ్స్ సెక్రటరీ కాకి మహేష్ (ఆర్మీ) ను కొన్నూరు గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కె.సాయికుమార్, మొయిన్ అలీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనాపురం మండలం నర్సింగాపురం గ్రామంలో బడుగుల చంద్రమ్మ- బాలస్వామి కుమారుడు శిరీష- శివ వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలోమాజీ జడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్,మాజీ కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మండల బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నేపల్లి మనోజ్ కుమార్ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ కురుమూర్తి గ్రామ యూత్ అధ్యక్షులు కృష్ణ ఆంజనేయులు ఆనంద్ రాములు తేజ తదితరులుపాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పర్యటిస్తున్నట్లు గురువారం కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు కల్యాణ లక్ష్మి చెక్కులు, సిఎంఆర్ఎఫ్ చెక్కులు, డ్రిప్ పైపుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరుకావాలని కోరారు.

## మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష - ఎస్ఐ రాజు

**దామరగి ద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్ణాటక రాష్ట్రం యాద్గిరి జిల్లా, గుర్మిట్కల్ తాలూకా చప్పేట్ల గ్రామానికి చెందిన అశోక్ తండ్రి బాబు, వయస్సు:32 అనే వ్యక్తి మద్యం సేవించి రెండోవ సారి బండి నడుపుతుండగా తేది06.11.2024 దామరగిద్ద పోలీసులు వాహనాల తనిఖీల్లో డ్రంక్ డ్రైవ్ నిర్వహిస్తే నాయకుని అశోక్ మద్యం అధికమోతాదులో తాగిండని అతని పై కేసు నమోదు చేయాగా ఈరోజు అనగా తేది:12.12.2024 గౌరవకోర్టు కోస్గి నందు కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎల్లప్ప హాజరు పరచగా గౌరవ మెజిస్ట్రేట్ ఫర్వీన్ బేగం అశోక్‌కి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. అతనిని రిమాండ్ తరలించడమైనది ఎస్ఐ రాజు తెలిపారు. కావున మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఒకవేళ నడిపితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్య తీసుకోబడును అని ఎస్సై రాజు తెలిపారు.

### విద్యార్థులకు ఆల్పాహారం పంపిణీ..



**కోస్గి మేజర్ న్యూస్:** హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందించే ఆల్పాహారంను ప్రారంభించారు. గురువారం పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆల్పాహారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు,ఎంఇఓ శంకర్ నాయక్,మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు బెజ్జు రాములు తదితరులు విద్యార్థులకు ఆల్పాహారం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి చొరవతో కొడంగల్ నియోజకవర్గంలో అన్ని మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆల్పాహారం అందించేందుకు హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులు సైతం సమయానికి పాఠశాలలకు చేరుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా పట్టణంలోని శ్రీరామ కాలనిలో స్థానిక కౌన్సిలర్ తుడుం మంజుల శ్రీనివాస్ ఆల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ఆల్పాహారం అందించారు. మండలంలోని అన్ని పాఠశాలలో ఆల్పాహారం కార్యక్రమాలను విద్యార్థులకు అందించారు.

### ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో కాంగ్రెస్ నాయకులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో ఇందిరమ్మ జిల్లా సర్వే ప్రారంభమైంది గురువారం నాడు సర్వేలో కాంగ్రెస్ నాయకులు సందర్శించారు ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న ఇండ్ల దగ్గరికి వెళ్లి పరిస్థితులను పరిశీలించారు పంచాయతి కార్యదర్శి దరఖాస్తు చేసుకున్న ఇంటి దగ్గరికి వెళ్లి కలెక్టర్కు ఫోటోలు దింపి అప్లోడ్ చేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న మంగ దొడ్డి నాగ శేషు యాదవ్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష జిల్లా ఆర్టిఐ చైర్మన్ కొంకి రమేష్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పిరు నాయకులు చంద్రశేఖర్ బాలయ్య వెంకటయ్య పార్థసారథి ధన్వాడ నాగరాజు కొంకలి కృష్ణయ్య ఉప్పరి యాదగిరి గుంతకల్ వెంకటేష్ బెండ్ల భాస్కర్ శ్రీశైలం సామేలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ అధికారి సుదర్శన్ రావు సూచించారు. గురువారం మండలంలోని హిందూపూర్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ,మండల విద్యాధికారి నిజాముద్దీన్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులో మధ్యాహ్న భోజనం వంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట గదుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధ్యాహ్న భోజన నిర్వాకులకు సూచించారు. ఉదయం అల్పాహారం,మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనంలో పూర్తి జాగ్రత్తలు పాటించి, బియ్యంలో పురుగులు, రాళ్లు, అపరిశుభ్రత లేకుండా జాగ్రత్తలు పాటించాలన్ని పేర్కొన్నారు. ఆనంతరం భద్రపరిచిన బియ్యం, ఆహార ధాన్యాలు, కూరగాయల నాణ్యతలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్, కేజీబీవీ పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### - మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్



**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ పోటీలకు పల్లె నుండి ప్రపంచస్థాయి విజేతల కోసం ఎంపికలను గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో మహబూబ్ నగర్ అర్బన్ స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ జిల్లా మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్  హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడుతూ క్రీడాకారులు తనలో ఉన్న నేర్పుణ్యాలను కనబరిచి రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో విజేతలుగా నిలవాలని సూచించారు. అదేవిధంగా మహబూబ్ నగర్ మూఢ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పల్లెల్లో గల యువతీ యువకులలో ఉన్న క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి పరిచి ప్రపంచ స్థాయి క్రీడాకారులతో పోటీపడే విధంగా ఈ క్రీడల పోటీలు నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు ఎంపీ వెంకటేష్, మక్సుద్ బిన్ అహ్మద్ జాకీర్  అడ్వకేట్లు, వ్యయం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** మానవపాడు మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే విజయుడు గురువారం ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడలపై శిక్షణ పొంది జిల్లా రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకునే అవకాశం ఉందన్నారు .కావున విద్యార్థులు క్రీడల పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల క్రీడా విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయుడు  ను ఉపాధ్యాయులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శీను, మాజీ జెడ్పిటిసి మద్దిలేటి, బైరాపురం మాజీ సర్పంచ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మక్తల్‌కు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి రాక



**మక్తల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, కమిషన్ సభ్యుల బృందం మక్తల్ మండలంలో నేడు పర్యటించనున్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలు తీరును క్షేత్ర స్థాయిలో కమిషన్ బృందం పర్యవేక్షించనుంది. అందులో భాగంగా  ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని, అంగన్వాడి కేంద్రాలను, రేషన్ షాపులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమిషన్ సభ్యులు పరిశీలించనున్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు



**జడ్చర్ల మేజర్ న్యూస్:** అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహిస్తుందని 9 వార్డ్ కౌన్సిలర్ చైతన్య చౌహన్ తెలిపారు. గురువారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వార్డులోని విజయనగర కాలనీలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటు వార్డు కమిటీ సభ్యులు కలసి సర్వే చేపట్టారు. ఎ ఒక్క నిరుపేదకు అన్యాయం జరగకుండా చూసి ఇల్లు లేని నిరుపేదకు 100 శాతం ఇల్లు వచ్చేలా సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమలం శేఖర్, సూర్య చౌహన్,  సాయి బాబా, వార్డ్ అధికారి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టుకతో వచ్చే లోపాలను సకాలంలో గుర్తించాలి

### -జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కే వి స్వరాజ్య లక్ష్మి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పుట్టుకతో వచ్చే లోపాలను వెంటనే గుర్తించి సకాలంలో  అవసరమైన చికిత్స అందించడం వల్ల ఆ లోపాలను అధిగమించ వచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ స్వరాజ్య లక్ష్మి  %=.దీ.నా.ఖ% మొబైల్ హెల్త్ టీం వైద్యాధికారులకు మరియు సిబ్బందికి సూచించారు. గురువారం రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమ వైద్యాధికారులకు మరియు సిబ్బందికి ఈ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను, అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులను పరీక్షించిన తర్వాత గుర్తించిన అనారోగ్య సమస్యల నుంచి బయట పడేంత వరకు వారిని ఫాలో-అప్  చేయాలని సూచించారు. అనిమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమంలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు తప్పనిసరిగా  చేసి, రక్త హీనతతో బాధపడే విద్యార్థిని విద్యార్థులకు  అవసరమైన చికిత్స చేసి, ఐరన్ ఫోలిక్  మాత్రలు ఇవ్వడం, ముఖ్యంగా పోషకాహారం గురించి కౌన్సెలింగ్ చేయాలన్నారు. ఆశ్రమ పాటశాల లోని విద్యార్థిని విద్యార్థులు అందరికీ సికెల్ సెల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, డిప్యూటీ డి. ఏమ్.హెచ్, ఓ. డాక్టర్ వెంకటదాస్, డాక్టర్ భీమా నాయక్, మొబైల్ హెల్త్ టీం వైద్యాధికారులు, %పీూఎజుూ% విజయ్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు పండుగ వాతావరణంలో నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్..బి.యం. సంతోష్




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** సంక్షేమ గృహాలు, పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమంకు పండుగ వాతావరణంలో నిర్వహించాలని  జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఈ నెల 14 శనివారం రోజు జిల్లాలోని అన్ని విద్య సంస్థలలో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ  ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాలు,పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తారని, అందుకు అనుగుణంగా విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలని, విద్యాసంస్థ ఆవరణలో శానిటేషన్ చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలతో రుచికరమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించుటకు కృషి చేస్తుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రతి హాస్టల్ కి ఒక అధికారిని నియమించి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రణాళిక ప్రకారం విద్యార్థుల యొక్క స్థితిగతులను తెలుసుకుంటూ అందిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేస్తూ ఉన్నామని తెలిపారు. జిల్లాలో పక్కా ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ ,నర్సింగరావు, జిల్లా పరిషత్ సీఈవో కాంతమ్మ, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు, ఏస్సి వెల్ఫేర్ సరోజా, ప్రిన్సిపల్స్, అన్ని సంక్షేమ శాఖల వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థుల బావిష్యత్ పై తల్లి దండ్రుల బాధ్యత ఎంతో ఉంది

### - మిడ్జిల్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య

### - తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మిడ్జిల్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య విధ్యార్థులు, విద్య, తల్లిదండ్రుల సమావేశము తాసిల్దార్ పులి రాజు, జిల్లా వ్యవసాయ శాఖ స్పెషల్ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశము గురువారం అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమలో అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల తల్లి దండ్రులు పిల్లలపై బాధ్యతగా ఉండాలి అప్పుడే విద్యార్థులు సరైన మార్గం లో ఉంటారు. అనుకున్న గమ్యానికి వెళతారు, చదువును నిర్లక్ష్యం చేయవద్దు . చదువు ఉంటే ఎప్పటికీ తరగని ఆస్తి, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాలల దుర్వినియోగం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, చైల్డ్ లైన్ 1098, బోండెడ్ లేబర్ పోస్కో చట్టం, వేధింపులు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, యాంటీ-ర్యాగింగ్, సెల్ఫ్ డిఫెన్స్, సైబర్ క్రైమ్ అంశాలపై  షీటీమ్  అందిస్తున్న సేవలు తల్లి దండ్రులకు వివరించారు. కార్యక్రమంలో మిడ్జిల్ ప్రెస్ క్లబ్ గౌరవ అద్యక్షులు వెంకటయ్య ,సాక్షి బాల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి గౌస్,జహాంగీర్ ,రామ్ గౌడ్,విద్యార్థుల  తల్లి దండ్రులు, కళాశాల అద్యపాక బృందం, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## బీసీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని స్పెషల్ ఆఫీసర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి .అరుణ రెడ్డి గురువారం రాత్రి సందర్శించారు . విద్యార్థులకు భగవద్గీత తో పాటు వివేకానందుడు తదితర ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వినియోగించుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని ,ఈ దిశగా వసతి గృహ పర్యవేక్షకులు శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ తరంగిణి పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757